విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 9, డిసెంబర్ 2025

విత్తన చట్టం బిల్లును కేంద్రం వెంటనే వెనక్కు తీసుకోవాలి..

జిల్లా రైతు సంఘాల సమన్వయ సమితి.. ప్రతుల దగ్ధం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : కేంద్ర ప్రభుత్వం నవంబర్ 1న ప్రవేశపెట్టిన నూతన విత్తనం చట్టం బిల్లును వ్యతిరేకిస్తూ జిల్లా రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో సోమవారం అనంతపురం టావర్ క్లాక్ వద్ద బిల్లు జిరాక్స్ కాపీలను తగులబెట్టి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగరాజులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ సర్కారు కార్పోరేట్ శక్తులకు వ్యవసాయాన్ని కట్టబెట్టడానికి ఈ నూతన విత్తన బిల్లును ప్రవేశపెట్టిందని మోడీ సర్కారు వచ్చినప్పటి నుండి రైతులు వద్ద నుండి వ్యవసాయాన్ని లాక్కొని కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టాలని చూస్తున్నదని అందులో భాగంగానే వ్యవసాయం మూడు నల్ల చట్టాల్ని 2020లో తీసుకొచ్చిందని దానిపై దేశవ్యాప్తంగా రైతాంగంలో ఆగ్రహావేశంలో రావడంతో రైతుల పట్టుదలతో ఉద్యమించడంతో భయపడి నరేంద్ర మోడీ నల్ల చట్టాల్ని వెనక్కి తీసుకున్నాడే తప్ప మోడీ మనసులో ఎప్పటికీ వ్యవసాయాన్ని కార్పోరేట్ శక్తులకు కట్టపెట్టాలని ఆలోచన మారలేదని పేర్కొన్నారు. మార్చుకోకపోతే రైతు ఉద్యమానికి కొట్టుకుపోతారని.. కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు జిల్లా అధ్యక్షులు డి.చెన్నప్ప యాదవ్, బిహెచ్. రాయుడు, ఏపీ కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి.టి. రామాంజనేయులు, కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ, మరో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాలరంగయ్య, రైతు కూలి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వైఫ్ ప్రెసిడెంట్ బండి రామకృష్ణ, పండ్లతోటల రైతు సంఘం జిల్లా కార్యదర్శి శివారెడ్డి, రైతు సంఘం నాయకులు మన్నీల వెంకటరాముడు, నాగేష్, కుళ్ళాయప్ప, ఛలపతి పాల్గొన్నారు,

బిల్లులను వెంటనే ఉపసంహరించాలి

విశాలాంధ్ర-పెద్దవడుగూరు: విత్తన ముసాయిదా బిల్లులను వెంటనే ఉపసంహరించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్దవడుగూరు గాంధీ విగ్రహం వద్ద సోమవారం రైతు సంఘం సిపిఐ నాయకులు బిల్లుల ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం సీనియర్ నాయకులు ఎద్దుల సూర్యనారాయణరెడ్డి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ నకిలీ విత్తనా వల్ల ప్రతి సంవత్సరం నష్టపోతున్నారని బిల్లు అమలుచేస్తే కార్పొరేట్ రంగానికి కేంద్రం ఊడిగం చేసినట్లే అన్నారు.కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, నారాయణ, ఆదినారాయణ, నాగేంద్ర, రంగనాయకులు, సుధాకర్ గౌడ్, నారాయణ స్వామి, కిరణ్ మల్లికార్జున పాల్గొన్నారు.

అంబులెన్స్ డ్రైవర్లను పోలీసులు బెదిరిస్తే ఊరుకునేది లేదు..

● ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : అంబులెన్స్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని అడిగితే బెదిరించిన సిఐ శ్రీకాంత్ పై ఎస్పీ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి ర్యాలీగా వెళ్లి అనంతపురం ఎస్పీ కార్యాలయం దగ్గర ధర్నా చేశారు. అన్యాయం జరిగిన వారికి న్యాయం చేయమని అడిగితే అక్రమంగా అంబులెన్స్ డ్రైవర్ల పైన కేసులు పెడితే దశలవారీగా ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుడతామని తెలిపారు. అందరి ఏకాభిప్రాయంతో ప్రభుత్వ హాస్పటల్ దగ్గర ఎటువంటి ఇబ్బందులు లేకుండా అంబులెన్స్‌లు సీరియల్ పెట్టుకొన్ని సక్రమంగా పని చేసుకుంటుంటే కార్మికులను బెదిరించడం సమంజసం కాదన్నారు. ఒకవర్గాన్ని బలపర్చడం న్యాయం అనుకుంటే మీరు ఎలా ప్రజల క్షేమాన్ని కోరే పోలీసులు అవుతారో ప్రశ్నించుకోవాలన్నారు. అంబులెన్స్ డ్రైవర్లపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలన్నారు. బతుకు తెరువు మాకు డ్రైవింగ్ ఏ అని మొరపెట్టుకుంటే వారికి న్యాయము చేయాల్సింది పోయి స్వార్థ పరులు మాయలో పడి న్యాయం కోరే వారి పై అక్రమ కేసులు పెడతారా అని ప్రశ్నించారు. నేటి నుండే అంబులెన్స్ డ్రైవర్స్ యూనియన్ డ్రైవర్లకు మద్దతుగా అవసరమైతే జిల్లా వ్యాప్తంగా పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి వి.కృష్ణుడు, నగర అధ్యక్షులు జి చిరంజీవి, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు, కోశాధికారి క ృష? నాయక్, ఆటో యూనియన్ నగర అధ్యక్షులు దుర్గాప్రసాద్, నరసింహులు, అంబేద్కర్ అంబులెన్స్ డ్రైవర్ అసోసియేషన్ నాయకులు ప్రవీణ్, షేక్షావల, నవీన్, రవి, వేణు,బద్రి, మార్కండేయ,గోపాల్, రాజా, హరి నాయక్, గంగా పాల్గొన్నారు.

అనర్హులకు ఇంటి పట్టాలు రద్దు చేయండి

విశాలాంధ్ర-నార్పల : గతంలో వైసీపీ హయాంలో అనర్హులకు ఇచ్చిన ఇంటి పట్టాలను రద్దు చేసి, అర్హులకు కొత్తగా పట్టాలు ఇవ్వాలని సోమవారం తాహసిల్దార్ అరుణ కుమారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని సర్వే నెంబరు 11 గత ప్రభుత్వంలో అర్హులకు ఇళ్లు ఉన్న వారికే ఇంటి పట్టాలు మంజూరు చేశారు. అందులో కొందరు అనధికారికంగా ఆక్రమించుకున్నారని, కాగా వైసిపి ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాల్లో అవకతవకలు జరిగాయని భావించి, ప్రభుత్వం వాటిని పునఃపరిశీలించి, అనర్హులను తొలగించి, నిజమైన పేదలకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి లు చాపల రామంజి, సుధాకర్ రైతు సంఘం మండల కార్యదర్శి లలితమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్ద పెద్దయ్య, నాగరాజు, నారాయణప్ప, ఉమాపతి, సూరి, పెద్దక్క, సంజీవరాయుడు, భాష, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు రుణాలు అందించండి

విశాలాంధ్ర-విడపనకల్లు : మండలంలో ఉన్న కౌలు రైతులందరికీ బ్యాంకు ద్వారా పంట రుణాలు అన్నదాత సుఖీభవ రూ. 20వేలు పంట ఈ క్రాప్ నమోదు చేయాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. కౌలు రైతులు కంది పప్పు, సెనగ, మిరప పంట సాగు చేసుకోవటానికి పెట్టుబడికి అప్పులు తెచ్చుకొని పంటలు వేశారు. అయితే ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలను కౌలు రైతులకు గుర్తింపు చేయాలని, కౌలు రైతులందరికీ ఎరువులు విత్తనాలు పురుగు మందులు సీసీఆర్స్ కార్డు ఉన్నవారందరికీ బ్యాంకు ద్వారా పంట రుణాలు అందించాలని, పంట ఈ క్రాప్ నమోదు చేయాలి కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ.రంగారెడ్డి, కౌలు రైతు సంఘం నియోజవర్గ కార్యదర్శి వెంకటేష్, కౌలు రైతు నాయకులు సుంకన్న, రామాంజనేయులు, శివమ్మ, సుంకన్న, సోమప్ప, రామాంజిని, దుర్గాప్ప తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : పేద ప్రజలకు అండగా నిలుస్తూ అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం సహాయం అందిస్తోందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శెట్టూరు మండలం యాటకల్లు గ్రామానికి చెందిన గరుడాపురం ధనుంజయకు మంజూరైన రూ. 25,833ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును సోమవారం ప్రజావేదికలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్థానిక నాయకుల సమక్షంలో బాధితుడి తండ్రి బ్రహ్మయ్యకు అందజేశారు.కళ్యాణదుర్గంలోని పలు కాలనీలకు చెందిన మహిళలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. నార్త్ ఉన్నత పాఠశాల సమీప కాలనీలో రోడ్డుకి లోటు, బలిజ కల్యాణమంటపం వెనుక ప్రాంతంలో విద్యుత్ లైను సమస్యలు ఉన్నాయని వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ శాఖ ఏఈకు ఫోన్ చేసి అక్కడి కాలనీల్లో వెంటనే విద్యుత్ వైర్లు లాగి, అవసరమైతే ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధికారులు ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు , చిత్తప్ప, డిష్ మురళి, అబ్దుల్ రహీం పాల్గొన్నారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు విరివిగా విరాళివ్వండి

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల కేంద్రంలో సిపిఐ వ్యవసాయ సంఘం కార్యదర్శి ఎంబి చెంద్రాయుడు అధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన లలిత కళాపరిషత్ మెయిన్ హాల్ అనంతపురంలో సిపిఐ చారిత్రాత్మక శత వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఈ ఉత్సవాలను జయప్రదం చేసేందుకు పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు మరియు ప్రజల నుండి విరివిగా విరాళాలు, వందేళ్ల పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించడానికి ఈ నిధులు కీలకమని పార్టీ నాయకత్వం పేర్కొంది. అందుచేత మన మండలవాసులు తమరికి తోచిన విరాళాలు అందించి శత వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరిగేలా తోడ్పాటు ఇవ్వాలని కోరారు. సేకరించిన నిధులు దేశవ్యాప్తంగా ఏడాది పొడవునా జరిగే కార్యక్రమాలు, సభలు, ప్రచార కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ఈ నిధులు ఉపయోగపడతాయి. ముఖ్యంగా, పార్టీ చరిత్రను, స్వాతంత్ర్యోద్యమంలో దానిపాత్రను ప్రజలకు వివరించడానికి, ప్రచారాలకు దోహదపడతాయని మండల ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో విడపనకల్ మండలం సిపిఐ నాయకులు రసూల్ వలి, వజ్రకరూరు మండల సిపిఐ నాయకులు సుల్తాన్, మహిళా సమైక్య సంఘం లీడర్ పార్వతి ప్రసాద్, నియోజకవర్గ ఇన్చార్జి నూర్జాన్ బేగం, వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా సహాయ కార్యదర్శిలు వనజాక్షి, వన్నూరమ్మ, సంజమ్మ, ఏఐఎస్ఎఫ్ ఉరవకొండ కోశాధికారి సుధాకర్, దళిత హక్కుల నాయకులు రామోజీ, కె.ఎర్రిస్వామి, సీనియర్ నాయకులు ప్రసాద్, ప్యాపిలి ఎర్రిస్వామి పాల్గొన్నారు.

కామ్రేడ్ నాగరాజు మృతి సీపీఐ పార్టీకి తీరని లోటు..

విశాలాంధ్ర-అనంతపురం : నాగరాజు మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు అని చేతి వ ృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు సి లింగమయ్య పేర్కొన్నారు. సోమవారం మైలమ్మ కాలనీలో సివి హరికృష్ణ అధ్యక్షత సంతాప సభ నిర్వహించారు. ఈ సంతాప సభలో లింగమయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... బి కే ఎస్ మండలం చాకలి ఐలమ్మ శాఖ కార్యదర్శి రజక యు సి.నాగరాజు అకాల మరణం జరిగిందన్నారు. ఐలమ్మ కాలనీ శాఖ కార్యదర్శిగా నాగరాజు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బండి రామకృష్ణ సిపిఐ జిల్లా సమితి సభ్యులు బంగారు భాష, సి.నాగప్ప చేతి వృత్తిదారుల సమాఖ్య నాయకులు కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మాట్లాడుతూ... భవిష్యత్తులో నాగరాజు కుటుంబానికి సిపిఐ మరియు చేతి వృత్తిదారుల సమాఖ్య రజక వృత్తిదారుల సమాఖ్య అందరూ అండగా ఉంటారని తెలియజేశారు. అనంతరం నాగరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో నగర అధ్యక్షులు టిసి భూషణ, విశ్వబ్రాహ్మణ లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షులు ఈశ్వరమ్మ, ఐలమ్మ కాలనీ నాయకులు ఆటో ఆది, చిన్న నారాయణస్వామి, బాల వెంకటేశు, లక్ష్మీనారాయణ, జయప్ప, ఓబులేసు, వీర నారప్ప, నరసింహులు, సీనా, రామకృష్ణ, లడ్డు, మల్లయ్య, మల్లు శివ తదితరులు పాలుగోన్నారు.

తోపుడు బండ్ల పంపిణీ

విశాలాంధ్ర-తాడిపత్రి: మహిళలు సమాజానికి వెలిగే జ్యోతులని వైసిపి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త విఆర్. రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం విఆర్. రామిరెడ్డి, విఆర్. వెంకటేశ్వర్ రెడ్డి సొంత నిధులతో దాదాపు 20 వేల రూపాయలు విలువచేసే తోపుడు బండ్లను ఐదుగురు నిరుపేద మహిళలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో జీవనోపాధి కల్పించుకుని సంతోషంగా, ఆరోగ్యంగా జీవించాలనే లక్ష్యంతో తోపుడు బండ్లను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో పేరం ఆదినారాయణ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, జయరాం, రామకృష్ణ, శ్రీనివాసుల రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్య..

విశాలాంధ్ర-రాప్తాడు: భోగినేపల్లి గ్రామానికి చెందిన చిట్ర తిరుపాలు పెద్ద కుమారుడు చిట్రా ప్రభాకర్ గంగలకుంట గ్రామానికి చెందిన లక్ష్మిని పదహారేళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. ఉమ్మడి కుటుంబంలో కుటుంబ పెద్దగా ఉంటూ గ్రామంలో వారికున్న ఐదెకరాల పొలంలో వివిధ రకాల పంటలు సాగు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. పంటలకు పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంతో పలువురు దగ్గర దాదాపు రూ.15 లక్షల వరకు అప్పు చేశాడు. అప్పు తీర్చలేక కుటుంబ సభ్యులతో ఇంటి వద్ద అప్పుడప్పుడు విసుగు చెందేవాడు. రుణదాతలు డబ్బులు అడుగుతుండడంతో ఈనెల 4వ తేదీన పొలంలోకి వెళ్లి పురుగుల మందు తాగాడు. తమ్ముళ్లు చిట్రా నరేష్, చిట్రా గణేష్ వెంటనే అనంతపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున మరణించాడు. మృతునికి భార్యలక్ష్మి, యశస్విని(11) ప్రదీప్ (4) చిన్నారులు ఉన్నారు.

10 నుంచి 21వ తేదీ వరకు టెట్ పరీక్ష : కలెక్టర్..

విశాలాంధ్ర- అనంతపురం టౌన్: ఈనెల 10వతేదీ నుంచి 21వతేదీ వరకు టెట్ (ఏపీ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్) పరీక్ష నిర్వహిస్తున్నామని, ఇందుకోసం పక్కాగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించిన అనంతరం టెట్‌పై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ టెట్ పరీక్ష కోసం జిల్లాలో 7 కేంద్రాలను ఎంపికచేయడం జరిగిందన్నారు. టెట్ పరీక్ష ప్రతిరోజు సెషన్ వన్ ఉదయం 9:30 గంటల నుంచి 12 గంటల వరకు, సెషన్ 2 మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్, డిఆర్ఓ, సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ ఏపీ ఎస్పీడీసీఎల్, ఏపీఎస్ఆర్టీసీ, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, పోలీస్ బందోబస్తు నిర్వహించాలని, అభ్యర్థుల కోసం ఆర్టీసీ వారు సరిపడే బస్సులు ఏర్పాటు చేయాలని, కేంద్రాలలో మెడికల్ అండ్ హెల్త్ సిబ్బంది ఫస్ట్ ఎయిడ్ కిట్స్ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, మల్లికార్జున, తిప్పే నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిఈఓ ప్రసాద్ బాబు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు

నీటి సమస్యను పరిష్కరించాలి

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కాలనీవాసులు

విశాలాంధ్ర-గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుపై మాలవాడలో ముఖ్యంగా నీటి సమస్యతో పాటు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ సోమవారం వార్డు ప్రజలు మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియాకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. 2006వ సంవత్సరంలో సత్యసాయి వాటర్ పైప్ లైన్ వేయడం జరిగింది కానీ అప్పటినుంచి ఇప్పటివరకు ఆ పైపులానికి నీటి సరఫరా ఆగిపోయింది పైపులైన్ పనులను పూర్తి చేసి నీటి సరఫరా చేయాలని, ట్యాంకర్లు కూడా పైకి రాకపోవడం వల్ల ప్రజలు నెల రోజులకు ఒకసారి నీళ్లు రావడంతో ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే వార్డుకి నీటి సమస్య తీర్చాలని తెలిపారు. అంతేకాక పై మాల వీధిలో రోడ్లు, వీధిలైట్లు వంటి అనేక సమస్యలు కూడ ఉన్నాయని వాటిని కూడా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున,చిన్న వెంకటేష్, పరమేశ్, బేల్దారి చంద్ర, చింతలయ్య, కే.రాజు, రంగా, నీలావతి,లక్ష్మి దేవి, లాలెమ్మ, కమల వార్డు ప్రజలు పాల్గొన్నారు.

అగ్ని వీరులుగా ఎస్‌కేపిన్ సిసి విద్యార్థులు

విశాలాంధ్ర-గుంతకల్లు : స్థానిక ఎస్ కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చదువుతున్న ఎన్సిసి విద్యార్థులు టి.మధు (బి ఎస్ సి), బి.మహేంద్ర (బీకాం) అగ్నివీరులుగా ఎంపికయ్యారు. సోమవారం ఎస్కేపి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇండియన్ ఆర్మీలో భాగమైన అగ్ని వీర్ ఉద్యోగానికి నిర్వహించే పరీక్ష, ఫిజికల్ మెడికల్ టెస్టులలో అర్హత పొంది అగ్ని వీరులుగా ట్రెనింగ్ పూర్తి చేశారని అన్నారు. టీ.మధు 3 ఈఎంఈ సెంటర్ భోపాల్‌లో ఏడు నెలల ట్రెనింగ్ పూర్తి చేసుకుని ఉత్తరప్రదేశ్ లోని మీరట్ 622 ఈఎంఐ బెటాలియన్‌లో పోస్టింగ్ తీసుకున్నారని అన్నారు. మహేంద్ర ఎంఈజి బెంగళూరులో ఏడు నెలల ట్రెనింగ్ పూర్తిచేసుకుని పంజాబ్ లోని పటాన్ కోట్ 202 ఇంజనీర్‌లో పోస్టింగ్ తీసుకున్నారని కళాశాల నుండి ఇదివరకే 12 మంది అగ్ని వీరులుగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సంవత్సరం కూడా మధు, మహేంద్ర అగ్నివీరులుగా ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ బాలకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్ శర్మ, కామర్స్ శాఖాధ్యక్షులు రాఘవేంద్ర ప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ కే.గోపినాయక్, డాక్టర్ ఆర్.నాగరాజు బసవరాజు, అల్తాఫ్, రిటైర్డ్ కామర్స్ అధ్యాపకులు అన్వర్ భాష, ఫిజికల్ డైరెక్టర్ కె.సురేష్ ఇతర అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల పొట్టగొడుతున్న హెడ్మాస్టర్‌ను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర-గుమ్మగట్ట: మండల పరిధిలోని పులకుంట గ్రామం అయ్యప్ప నగర్‌లో ఉన్న ఎంపీపీ స్కూలులో హెడ్మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కే.బషీర్ అహ్మద్‌ను సస్పెండ్ చేయాలని సోమవారం ఉదయం స్కూలు ముందున్న గుమ్మగట్ట రాయదుర్గం ప్రధాన రహదారిపై ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు ఆధ్వర్యంలో విద్యార్థులు, ఏజెన్సీ నిర్వాహకులు రోడ్డుకు అడ్డంగా బైఠాయించారు. అరగంటపాటు వాహనదారులకు అంతరాయం కలగడంతో విషయం తెలుసుకున్న ఎస్ ఐ ఈశ్వరప్ప, ఏంఈఓ సోమశేఖర్, హుటాహుటిన అక్కడికి చేరుకుని నిరసనను శాంతింపచేశారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎండీఎం ఏజెన్సీ నిర్వాహకులు స్కూలు ఆవరణలో నిరసనచేపట్టారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు మాట్లాడుతూ హెడ్మాస్టర్ విద్యార్థులకు ఇవ్వాల్సిన బియ్యం కొలతల్లో కోతలు పెడుతున్నాడని ప్రతి రోజు ముప్పై మంది దాకా విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారన్నారు. గతంలో కూడా ఈ హెడ్మాస్టర్ మూడు సార్లు సస్పెండ్ అయ్యారని అన్నారు. టాయిలెట్లకు తాళాలు వేసుకుని వెళ్తాడని విద్యార్థులు,ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ హెడ్ మాస్టరును వెంటనే సస్పెండ్ చేసి కొత్త హెడ్ మాస్టారును నియమించాలని డిమాండ్ చేశారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా 75వీరాపురం స్కూలును పరిశీలిస్తున్న డిప్యూటీ డిఈఓ మల్లారెడ్డికి ఎంఈఓ సోమశేఖర్ ఫోన్ ద్వారా సమస్యను తెలుపగా వెంటనే వచ్చి సమస్యలను అర్జీల రూపంలో తీసుకున్నారు.సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి వారంలోపు విచారణ చేసి హెడ్ మాస్టర్‌పై తగు చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డీఈఓ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ బొమ్మలింగ, విద్యార్థుల తల్లిదండ్రులు,స్కూలు కమిటీ మెంబర్ గీతా పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: రైతులు పండించిన మొక్కజొన్న, పత్తి అరటి, కంది తదితర పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం, మరియు వ్యవసాయ కార్యాలయాల ముందు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో అనేకమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించాలని పంటలకు గిట్టు ధర కల్పించి కొనుగోలు చేయాలన్నారు. అనంతరం తాసిల్దార్ కు వ్యవసాయ శాఖ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, ఆ పార్టీ జిల్లా నాయకులు అశోక్ కుమార్, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రి స్వామి, రాష్ట్ర కురవ సంఘం మాజీ డైరెక్టర్ కొడికి గోవిందు, ఎర్రిస్వామి రెడ్డి ఆ పార్టీ రైతు సంఘం నాయకులు సిద్దు, సర్పంచ్ జగదీష్, డిష్ సురేష్ పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై అవగాహన

విశాలాంధ్ర-నార్పల : ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎస్పీ ఆదేశాల మేరకు నార్పల ట్రైనింగ్ ఎస్సై గౌతం ఆధ్వర్యంలో అనంతపురం రూరల్ సబ్ డివైజన్ శక్తి టీం ద్వారా శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. మహిళల భద్రత కోసం శక్తి యాప్ వినియోగించు విధానం ఉపయోగాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, లైంగిక వేధింపులు, ఈవిటీజింగ్, విద్యార్థులకు వివరించారు. మీ మొబైల్ వాట్సాప్‌లో, ఇంస్టాగ్రామ్‌లో మీ వ్యక్తిగతంగా ఫోటోలు పెట్టరాదని తెలియని వ్యక్తులతో మీరు అనవసరంగా ఫోటోలు దిగితే మీ ముఖంని మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేస్తారన్నారు. శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే అత్యవసర సమయంలో యాప్ ద్వారా పోలీసులను సంప్రదించి నట్లయితే నిమిషాల వ్యవధిలో వారి వద్దకు చేరుకొని వారికి రక్షణ కల్పిస్తారని తెలియజేశారు.

స్థలం కేటాయించండి..

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టించడానికి స్థలం కేటాయించాలని సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు తహసిల్దార్ ప్రతాపరెడ్డి ఎంపీడీవో వీర్రాజును కలిసి కోరారు .యాడికి మండల ప్రజలకు అందరికీ కనిపించేలా మంచి సెంటర్లో స్థలం కేటాయిస్తామని తహసిల్దార్ ప్రతాపరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పండు, శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బాలు, అధికార ప్రతినిధి చిరంజీవి, శ్రీనివాసులు, జానకి రాముడు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎంపీ పుల్లయ్య, నరసింహులు, సూర్యుడు, వెంకటరాముడు, రామాంజనేయులు, నాగార్జున, సుబ్బరాయుడు, పెద్ద ఎత్తున అన్ని గ్రామాల ఎస్సీలు పాల్గొన్నారు.

జాబ్ కార్డులు జారీ చేయాలి

సిపిఐ నాయకుడు కే. రహీం

విశాలాంధ్ర-పామిడి: పామిడిలో ఉపాధి హామీ పథకానికి అర్హులైన పేద కుటుంబాలందరికీ వెంటనే నూతన జాబ్ కార్డులు జారీ చేసి, 100 రోజుల పని కల్పించాలంటూ సిపిఐ నాయకులు సోమవారం ఏపీవో ఆదినారాయణమ్మకు వినతిపత్రం సమర్పించారు. సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కే. రహీం మాట్లాడుతూ మూడు నెలల క్రితమే 120 పేద కుటుంబాలు జాబ్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా ఇప్పటివరకు స్పందన లేదన్నారు. పేదలందరికీ వెంటనే జాబ్ కార్డులు జారీ చేసి, ఉపాధి హామీ కింద పనులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల అధ్యక్షుడు నాగరాజు, ఇమాములు, బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

పీవీకేకే ఐటీలో సాంకేతిక శిక్షణ

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, శిక్షణ , నియామక విభాగం లో ఐబీఎం ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై విద్యార్థులకు శిక్షణ నిర్వహించారు. కార్పొరేట్ ట్రైనింగ్ , ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బి. వెహీదా పార్వీన్ మాట్లాడుతూ పరిశ్రమకు అనుగుణంగా రూపొందించిన మాడ్యూల్స్ విద్యార్థులకు గ్లోబల్ సర్టిఫికేషన్లతో పాటు అత్యుత్తమ నైపుణ్యాలను అందిస్తున్నామన్నారు. ప్రిన్సిపల్ డా .బండి రమేశ్ బాబు మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ యొక్క అన్ని విభాగాలలో ఏఐ వేగంగా పెరుగుతోందని, భవిష్యత్‌లో కీలక భూమిక పోషించబోతుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ కిషోర్ పల్లె, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, నియామకాల అధికారి డా.సీ.భానుకిరణ్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నీటి తీరువా వసూలు చేయండి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని వివిధ గ్రామాల్లో హెచ్ఎల్‌సి ఆయకట్టు కింద భూములకు సంబంధించి నీటి తీరువా వసూలు వేగవంతం చేయాలని వీఆర్వోలకు తాసిల్దార్ ముని వేలు ఆదేశించారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ముని వేలుఅధ్యక్షతన వీఆర్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దరఖాస్తులను త్వర తగతిన పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ బాలకిషన్, వీఆర్వోలు సుజాత, శృతి, సుధాకర్ నాయుడు, యుగంధర్, రామన్న, భీమప్ప, కిరణ్ పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోగా ఏకాంబరేశ్వరయ్య

విశాలాంధ్ర-బెలుగుప్ప : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జిఎస్ డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవోగా ఏకాంబరేశ్వరయ్య సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు ఎంపీపీ పెద్దన్న ఎంపీడీవోల సత్యనారాయణ, టిడిపి నాయకుడు మల్లికార్జున ఏకాంబరేశ్వరయ్యకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి సత్కరించారు. అనంతపురం జెడ్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తుండే వాడినని తెలిపారు

వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బెలుగుప్ప: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో వెంకటాద్రిపల్లికి చెందిన హోటల్ నిర్వాహకుడు చంద్రమౌళి(60) మృతి చెందాడు. చంద్రమౌళి బెలుగుప్పకు వెళ్లి పని నిమిత్తం స్వగ్రామానికి బయలుదేరగా ఆవులెన్న క్రాస్ సమీపాన తిప్పేస్వామి అనే వ్యక్తి ఎదురుగా బైకుపై వస్తూ ఢీకొనడంతో చంద్రమౌళి తలకు తీవ్ర గాయాలు కావడంతో కళ్యాణదుర్గం ఆసుపత్రి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు, భార్య శకుంతల, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, మంగళవారం 9, డిసెంబర్ 2025

కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు..

దీపికా ప్రతిభకు గుర్తింపుగా రూ.2,00,116 ఆర్థిక ప్రోత్సాహం ప్రకటించిన మంత్రి సవిత

విశాలాంధ్ర-గుడిబండ: మడకశిర జూనియర్ ప్రభుత్వ కళాశాలలో భారత క్రికెట్‌కు మెరిసిన నక్షత్రం ధ్రువతార కుమారి దీపికా అని మంత్రి సవితమ్మ అన్నారు. మన జిల్లాకే గర్వకారణమైన భారత అంధ మహిళల క్రికెట్ టీమ్ కెప్టెన్ కుమారి దీపికా అంతర్జాతీయ స్థాయిలో భారత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశ ప్రజల ప్రశంసలు అందుకుంటోందని పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామితో కలిసి మడకశిరలో ఘనమైన అభినందన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సవితమ్మ హాజరయ్యారు. ముందుగా మడకశిర ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించగా, అనంతరం కళాశాల మైదానంలో అభినందన సభ నిర్వహించారు. సభలో మంత్రి సవిత మాట్లాడుతూ దీపికా మన అందరికీ ఆదర్శమన్నారు. దృష్టిలోపం ఉన్నప్పటికీ దృఢ సంకల్పం, క్రమశిక్షణ, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని దీపికా నిరూపించింది. మడకశిర గర్వకారణమైన ఈ ముద్దుబిడ్డ ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రతిష్ఠను మరొకసారి నిలబెట్టిందని మంత్రి ప్రశంసించారు. దీపికా కృషికి గుర్తింపుగా 2,00,116 ఆర్థిక ప్రోత్సాహాన్ని ప్రకటించారు.క్రీడాకారుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, పల్లె సిందూరారెడ్డి, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, సినీ నటుడు సాయి కుమార్, కర్ణాటక స్వచ్ఛంద సంస్థల వ్యవస్థాపకులు మహంతేష్, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజలు మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.

భారీగా హవాలా నగదు జప్తు చేసిన పోలీసులు

విశాలాంధ్ర-పెనుకొండ: ముంబై నుంచి బెంగళూరుకు ఒక కారులో అక్రమంగా తరలిస్తున్న సుమారు కోటికి పైగా హవాలా నగదును ఐదు రోజుల క్రితం పెనుకొండ శివారులో పోలీసులు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిసింది గత మంగళవారం పెనుకొండ మండలంలోని హరిపురం శివారులో 44వ జాతీయ రహదారిపై గుర్తు తెలియని వ్యక్తులు కారుణ ధ్వంసం చేసి ఒక వ్యక్తిని బలవంతంగా మరో కారులో ఎక్కించి తీసుకెళ్లారు ఈ ఘటనపై పోలీసులు పట్టణ శివారులో అనుమానాస్పదంగా వెళుతున్న ఒక కారును అడ్డగించి సోదాలు నిర్వహించారు అందులో కోటికి పైగా హవాలా నగదు గుర్తించి సీజ్ చేశారు, ఈ కేసుకు సంబంధించి పోలీస్ బృందాలు బెంగళూరు, చెన్నైలలో, విచారణ చేస్తున్నట్లు సమాచారం, ఈ సంఘటనపై పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘువన్ ను,వివరణ కోరగా జాతీయ రహదారిపై వస్తున్న వాహనాన్ని కొంతమంది వ్యక్తులు అడ్డగించి అందులో కొంత నగదును తీసుకెళ్లినట్లు అలాగే మేము సీజ్ చేసినటువంటి 1 కోటి 21 లక్షల రూపాయలు మీద కేసు నమోదు చేసుకొని కోర్టుకు అప్పజెప్పామని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పైపులైనుకు మరమ్మతులు చేసిన అధికారులు..

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర- నంబులపూలకుంట: కలుషితమవుతున్న మంచి నీరు' శీర్షికన సోమవారం ప్రచురితమైన వార్తపై పంచాయతీ అధికారులు వెంటనే స్పందించారు. గ్రామంలో లీకై వృథాగా పోతున్న మంచినీటి పైపులైనును అత్యవసరంగా మరమ్మతు చేసి సమస్యను తాత్కాలికంగా నివారించారు. నీరు గుంతల్లో నిల్వ ఉండి వ్యాధులు వ్యాపించే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, సంబంధిత ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్ చల్లి శుభ్రత చర్యలు చేపట్టారు. గ్రామంలో తరచూ పైపులైన్లు దెబ్బతింటున్న నేపథ్యంలో, పూర్తిస్థాయి పరిష్కారంగా పైపులైనును త్వరలో పూర్తిగా మార్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పంచాయతీ కార్యదర్శి ధనుంజయ తెలిపారు. ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఇలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అందించే పని కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సునీత, పారిశుధ్య కార్మికులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చుక్కల భూముల సమస్యలు పరిష్కారం చేయాలి

సిపిఐ రాస్తారోకో

విశాలాంధ్ర, ముదిగుబ్బ: మండలంలో చుక్కల భూములు ఫ్రీ హెూల్డ్ భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రైతులు సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో కరెంటు ఆఫీస్ నుంచి ర్యాలీగా బయలుదేరి, నాలుగు రోడ్ల కూడలిలో రాస్తారోకో నిర్వహించిన అనంతరం రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వినతిపత్రాన్ని ఇన్‌చార్జి తహసీల్దార్ మునుస్వామికి అందజేశారు. సిపిఐ నాయకుడు చెల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ, 1954కి ముందు పట్టాలు ఉన్న భూములను 2018లో 22ఏ జాబితాలో చేర్చడంతో రిజిస్ట్రేషన్ ఆగిపోయిందని, అలాగే గత ప్రభుత్వంలో ఫ్రీ హెూల్డ్ చేసిన అసైన్డ్ భూములపైనా ప్రస్తుత ప్రభుత్వం నిషేధం విధించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాత పట్టా భూములను 22ఏ జాబితా నుంచి తొలగించాలని, ఫ్రీ హెూల్డ్ భూములపై నిషేధాన్ని ఎత్తివేయాలని సీపీఐ డిమాండ్ చేసింది. సమస్యలు పరిష్కరించకపోతే కలెక్టరేట్ ముట్టడి, చలో అమరావతి వంటి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి తిప్పయ్య, సీపీఐ పార్టీ కార్యకర్తలు ఈశ్వర్ నాయక్, రమేష్‌నాయుడు, వెంకట్రాముడు, కుర్రానాయుడు, లింగుట్ల రామకృష్ణ, వెంకటేశ్వరనాయక్, శంకర, మధు, వెంకటేష్, కొండయ్య, మంగలి శీన, చాంప్లానాయక్, సన్నాభాయ్, సరస్వతి బాయ్ రైతులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియోను విజయవంతం చేద్దాం..

విశాలాంధ్ర-పుట్టపర్తి : జిల్లావ్యాప్తంగా డిసెంబర్ 21న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని వందశాతం విజయవంతం చేయాలని, ఇందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ హాలులో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు రూపకల్పన చేసిన "పల్స్ పోలియో గోడపత్రికలను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సున్న నుండి ఐదు సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ప్రతి శిశువుకూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలన్నారు. 21వ తేదీన బూత్ దినం సందర్భంగా పిల్లలందరికీ పోలియో చుక్కలు ఇవ్వడానికి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.22 23 తేదీలలో ఇంటింటికి వెళ్లి ఏవైనా పిల్లలు మిస్సయి ఉంటే తప్పనిసరిగా చుక్కలు వేయాలని, హై-రిస్క్ ప్రాంతాలను మొబైల్ బృందాలు తప్పనిసరిగా సందర్శించి అక్కడ ఉన్న అర్హులైన పిల్లలకు చుక్కలు వేయాలని ఆదేశాలు జారీ చేశారు. తల్లిదండ్రులు పిల్లలను తప్పనిసరిగా పోలియో బూత్‌కు తీసుకువచ్చి ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం తమ వంతు పాత్ర పోషించాలన్నారు.

ఫ్లోర్ బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ స్థాయం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సంజయ్ నగర్‌లో గల బిఎస్సార్ మునిసిపల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ఈనెల 6,7 తేదీలలో నరసరావుపేటలోని దేశాని పల్లిలో గల ఢిల్లీ స్కూల్‌లో జరిగిన ఫ్లోర్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో ద్వితీయ స్థానం (స్టేట్ సెకండ్), రజత పతకం కైవసం చేసుకున్నారని పాఠశాల హెడ్మాస్టర్ జ్యోతిలక్ష్మి, ఉమ్మడి జిల్లాల ఫ్లోర్ బాల్ క్రీడల జిల్లా కార్యదర్శి, పాఠశాల పిఈటి లక్ష్మీనారాయణ తెలిపారు. పాఠశాల తరఫున ఈ ఫ్లోర్ బాల్ పోటీల్లో పదిమంది విద్యార్థినీలు పాల్గొన్నారని తెలిపారు. ఇందులో 8వ తరగతి విద్యార్థినీలు హేమశ్రీ, అప్ప అంజయ్, రోహిణి, 9వ తరగతి కీర్తి, పావని, సహస్ర రెడ్డి, ఈశ్వరి, గౌతమి, పదవ తరగతి విద్యార్థినిలు ఉషశ్రీ, శ్రీదేవి తమ ప్రతిభ కనబరచి మా పాఠశాలకు జిల్లాకు రాష్ట్రానికి పేరు తెచ్చారని తెలిపారు. హెడ్మాస్టరు జ్యోతిలక్ష్మి, పీఈటి లక్ష్మీనారాయణ, సాంఖ్యికశాస్త్రం ఉపాధ్యాయుడు ప్రకాష్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

సెలవుల్లో కూడా మధ్యాహ్న భోజనం..

విశాలాంధ్ర-ధర్మవరం: పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఒక మంచి శుభవార్త తెలిపిందని, ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో నోరు రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మార్చి నెల వరకు సెలవు రోజుల్లో కూడా మధ్యాహ్న భోజనం అమలు పరుస్తున్నారని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ - 1. రాజేశ్వరి దేవి, ఎం ఈ ఓ-2 గోపాల్ నాయక్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సెలవు రోజుల్లో స్పెషల్ క్లాసులకు హాజరయ్యే టెన్త్ విద్యార్థులకు రోజు వారీ మెనూ ప్రకారం మిడ్ డే మీల్స్ అందించాలని ఆయా పాఠశాల హెడ్మాస్టర్ లనుజిల్లా డీఈవో కిష్టప్ప ఆదేశాల మేరకు ఆదేశించడం జరిగిందన్నారు. పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు దృష్టిలో పెట్టుకొని ప్రతినెలా రెండవ శనివారం, ఆదివారం ప్రత్యేక క్లాసులకు హాజరు కావాలన్నారు.

నిత్యాన్నదానం అంటే దైవసేవతో సమానం

విశాలాంధ్ర-ధర్మవరం: నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం దైవ సేవతో సమానమని బీజేపీ జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ తెలిపారు. సోమవారం ధర్మవరంలోని షిరిడీ సాయి బాబా ఆలయంలో మాల ధరించిన స్వాములకు బిజెపి జిల్లా కార్యదర్శి డోల రాజారెడ్డి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని వారు చూసి స్వయంగా అభినందించారు. డోలా రాజారెడ్డి బిజెపి పార్టీలో ఉండడం మాకు కొండంత అండగా ఉందని తెలిపారు. ప్రతి వ్యక్తి సేవాభావాన్ని అలవర్చుకోవాలని, మానవతా విలువలను పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, గిరిరాజ్ నగేష్ గారు ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు గోట్లురు అనిల్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు నాగరత్నమ్మ,బత్తలపల్లి మండలాధ్యక్షులు ఆకులేటి భాస్కర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు క్రికెట్ కిట్ల వితరణ

విశాలాంధ్ర-ధర్మవరం: మండలంలోని ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్పోర్ట్స్ గేమ్ నిర్వహణలో భాగంగా చేయూతనిచ్చేందుకు రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ వారు తమ తరఫున రెండు విలువైన క్రికెట్ కిట్లను ఎంఈఓలకు అందజేశారు. అనంతరం ఎంఈఓలు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవిలు ఇన్నర్ వీల్ అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-ధర్మవరం : ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా పట్టణంలోని ఏడో వార్డు ఇంచార్జ్ గడ్డం రంగా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. సంతకాల సేకరణ మాజీఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆదేశాల ప్రకారం చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంతవరకు ఈ పోరాటాలు ఆగవు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రవీందర్ రెడ్డి,ఓం మునీంద్ర, చెన్నారెడ్డి, నారాయణస్వామి, గోపాల్‌రెడ్డి, పల్ల బాబు, సోము, నరసింహులు, హరి పాల్గొన్నారు.

12న కాలభైరవ స్వామి జన్మాష్టమి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని చక్రవర్తి టాకీస్ దగ్గర గల (భైరవ నగర్) కాలభైరవ స్వామి ఆలయంలో ఈనెల 12వ తేదీన స్వామి వారి జన్మాష్టమి (మహా భైరవాష్టమి) వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు పూజారి ధనుంజయ్ ఆచారి, భక్తబృందం వారు తెలిపారు. సుగంధ ద్రవ్యములచే అభిషేకము, అఖండ దివ్య జ్యోతి ప్రవేశం, సాయంత్రం రుద్ర భైరవ అలంకార దర్శనం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గోదా రంగనాథ మహిళా మండలి వారిచే కోలాట ప్రదర్శన సాయంత్రం స్వామి వారిని గ్రామ ఉత్సవం ఉంటుందని అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

వాజ్‌పేయి ప్రజాస్వామ్య విలువల పరిరక్షకుడు

విశాలాంధ్ర-ధర్మవరం : అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రజాస్వామ్య విలువల పరిరక్షకుడు అని ధర్మవరం నియోజకవర్గం మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకల సందర్భంగా మాట్లాడుతూ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో ఈనెల 11వ తేదీన ఏర్పాటు చేయబోయే విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు విజయవంతం చేయాలని తెలిపారు. ధర్మవరంతో పాటు రాష్ట్రంలోని 25 జిల్లాలలో వాజ్‌పేయి విగ్రహాల ఆవిష్కరణకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్ఠ వేడుకకు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, రాష్ట్రంలోని ఎంపీలు ఎమ్మెల్యే, బిజెపి విభాగాల ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, తాడిమర్రి మండలాల అధ్యక్షులు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన టిప్పు సుల్తాన్ మిత్రబృందం

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణం 38వ వార్డుకు చెందిన టిప్పు సుల్తాన్, వారి స్నేహితులు, సన్నిహితులు, మిత్ర బృందం భారతీయ జనతా పార్టీ ధర్మవరం నేత జమీర్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్న సభలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. హరీష్ బాబు మాట్లాడుతూ హరీష్ బాబు టిప్పు సుల్తాన్ వారి స్నేహితులు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి దిశ, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వం, రాష్ట్రంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సేవా ధోరణితో ప్రేరణ పొంది పార్టీలోకి చేరడం ఆనందదాయకమని తెలిపారు. పార్టీ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, మైనార్టీ నాయకులు జమీర్, నబీరసూల్, చిన్న లింగమయ్య, వడ్డే శినా, బోయ నరసింహులు, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దీపికను అభినందించిన పాండురంగప్ప

విశాలాంధ్ర-రొళ్ల: దేశం గర్వించే స్థాయిలో మడకశిర నియోజకవర్గానికి మారుమూల ప్రాంతమైన అమరాపురం మండలం తంబాలహట్టి గ్రామానికి చెందిన అంధుల క్రికెట్ కెప్టెన్ దీపికను సోమవారం మడకశిర జూనియర్ కళాశాల మైదానంలో బహిరంగ సన్మాన వేదికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుంచిటిగా ఒక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప క్యాప్టన్ దీపికను అభినందించారు.. అనంతరం సినీనటుడు సాయికుమార్ మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా చంటి

విశాలాంధ్ర-తనకల్లు : బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా హసనాపురం చంటి ఎన్నికయ్యారు. సామాన్య కుటుంబంలో జన్మించి బీజేపీ కార్యకర్తగా ప్రస్థానాన్ని ప్రారంభించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ అంచలంచలుగా ఎదుగుతూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని రెండుసార్లు తనకల్లు బీజేపీ మండలాధ్యక్షులుగా కొనసాగి జిల్లాలో అనేక పదవులను చేపట్టి రాష్ట్ర నాయకుల దృష్టిని ఆకర్షించి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు శక్తి వంచన లేకుండా పార్టీ బలోపేతం చేస్తానని.. అందరికీ అందుబాటులో ఉంటానన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మదన్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ విష్ణువర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు

డ్రైనేజీ ఏర్పాటు చేయాలి..

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు : మండల కేంద్రంలోని కదిరి-హిందూపురం ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ సౌకర్యం ఏర్పాటు చేయాలనీ సిపిఐ మండల కార్యదర్శి చలపతి నాయుడు డిమాండ్ చేశారు. ప్రధాన రహదారికి ఇరువైపుల డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో హెూటల్లు, నివాసాల నుంచి వస్తున్న మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చినుకుపడితే చాలు రోడ్డంతా మురుగునీటితో చిత్తడి చిత్తడిగా తయారవుతున్నదని సిపిఐ నాయకులు సుధాకర్ పూల శ్రీనివాసులు, రత్నాబాయి తదితరులు వాపోయారు.

15న ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-నల్లమాడ : మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఎస్.కె మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో డిసెంబర్ 15న పేదల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు మండల టీడీపీ కన్వీనర్ మైలే శంకర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ప్రత్యేక వైద్యులు డాక్టర్ ఎస్ఎం జునైద్, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ భాస్కర్ నాయుడు, డాక్టర్ నఖి, నల్లమాడ మెడికల్ ఆఫీసర్ బాబ్జన్ పాల్గొంటారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండలంలోని ఎమ్మార్వో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అలసత్వం వహించకుండా వెంటనే పరిష్కరించాలని టిడిపి కూటమి నాయకులు అధికారులతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి మండల కన్వీనర్ కరణం ప్రభాకర్ నాయుడు, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రమేష్ బాబు, కోట్ల బాబి తదితర నాయకులు హాజరయ్యారు. గ్రీవెన్స్ సమావేశానికి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వివరించగా, వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని నాయకులు అధికారులను కోరారు. బాధితులకు తక్షణ న్యాయం అందేలా చూడాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

పారదర్శకంగా మినీ అంగన్‌వాడీ కార్యకర్తల అప్‌గ్రేడేషన్ ప్రక్రియ..

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లాలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 370 మంది మినీ అంగన్వాడి కార్యకర్తలను పారదర్శకంగా మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగిందని ఐసిడిఎస్ పిడి ప్రమీల రాణి పేర్కొన్నారు. సోమవారం ప్రకటన విడుదల చేస్తూ ఈ అప్‌గ్రేడేషన్ కార్యక్రమం పూర్తిగా కమిటీ ఆదేశాలు, అర్హత ప్రమాణాలు, నియమాల ప్రకారం నిష్పాక్షపాతంగా చేపట్టినట్లు అధికారికంగా తెలియజేశారన్నారు.అప్‌గ్రేడేషన్ ప్రక్రియలో ఎలాంటి అనైతిక ప్రయోగాలు, డబ్బు లావాదేవీలు జరగవన్నారు. జిల్లా స్థాయిలో తీసుకున్న ప్రతి నిర్ణయం పారదర్శకతకు కట్టుబడి ఉంటుందన్నారు .ఏ మినీ అంగన్వాడి కార్యకర్త అయినా ఎవరైనా అధికారులకు డబ్బు ఇవ్వడానికి ప్రయత్నించినా, డబ్బులు ఇచ్చినా ఎటువంటి విచారణ అవసరం లేకుండానే సంబంధిత కార్యకర్తను వెంటనే పదవి నుండి తొలగిస్తాం అని ఆమె స్పష్టం చేశారన్నారు.అదేవిధంగా అప్‌గ్రేడేషన్‌కు సంబంధించి అర్హత కలిగిన వారికి మాత్రమే ప్రమోషన్ లభించిందని, భవిష్యత్తులో కూడా ఇదే విధమైన పారదర్శక విధానాన్ని కొనసాగించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

ఆలయంలో చోరీకి పాల్పడిన ఈఓ అరెస్ట్

విశాలాంధ్ర-కదిరి : కదిరి రూరల్ పరిధిలోని యర్రదొడ్డి గంగమ్మ ఆలయంలో చోరికి పాల్పడిన ఈఓ మురళీకృష్ణను అరెస్ట్ చేసినట్లు డిఎస్పి శివన్నారాయణ స్వామి, సిఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనుమతి లేకుండా అమ్మ వారి వెండి, బంగారు ఆభరణాలు, చీరలు ఆటోలో తరలిస్తున్నారన్న సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి 5కేజీల 573 గ్రాముల వెండి ఆభరణాల విలువ రూ. (6లక్షలు) 1.980గ్రాముల బంగారం విలువ (19,300) బంగారం,15చీరల విలువ రూ. 4300 మొత్తం రూ. 6లక్షల 23వేల 600 విలువ గల వస్తువులను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

మాట నిలబెట్టుకున్న టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-చిలమత్తూర్: చిలమత్తూర్ పంచాయతీ పరిధిలోని చేనేపల్లి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్లపై మురుగు ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లుతున్న దుస్థితిని చూసి పల్లె నిద్రలో గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు వీరయ్య, పొలిటికల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు సురేంద్ర, బాలాజీ లక్ష్మీనారాయణ యాదవ్ డ్రైనేజీలు వేగంగా పనులు చేపట్టారు.

ఆటో బోల్తా .. ప్రయాణికులకు గాయాలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలో సోమవారం బాబయ్య దర్గా ఉరుసు ఉత్సవాలకు విచ్చేసిన భక్తాదులు పెనుకొండలోని కొండమీద వెలసిన నరసింహస్వామి ఆలయాన్ని సందర్శించుకుని తిరిగి ఆటోలో వస్తుండగా కొండ మార్గంలో ఆటో బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న 6 మంది రెహానా మెహబూబ్ బేగం బాబావలి ఎహరాన్ షాన్ బాబు తదితరులకు గాయాలు కాగా వారికి వెంటనే 108 ద్వారా ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సత్తా సాటిన అగళి విద్యార్థులు

విశాలాంధ్ర-అగళి : జిల్లా స్థాయిలో సోమవారం జరిగిన కౌశల్ -2025లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానం లో విజయం సాధించారు. జిల్లా స్థాయి విజేతలైన బిదీక్షత, జి.సంజనలు జిల్లా విద్యా శాఖధికారి క్రిష్టప్ప డిప్యూటీ డీఈఓ జాన్ రెడ్డప్ప, డీఎస్ఓ తనూజ్ కుమార్ చేతులమీదుగా నగదు, మోమెంటో, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. గైడ్ టీచర్ షబ్బీర్, మహమ్మద్ అలీ ప్రధానోపాధ్యాయులు పి.మస్తాన్ ఖాన్ ప్రశంస పత్రాలు అందుకున్నారు.

IN THE COURT OF THE
PRL.JUNIOR CIVIL JUDGE,
DHARMAVARAM
O.S. No: 425/2023

Between:
B.Yethirajulu ...*Plaintiff*
And
1.Mamella Rangaswamy
2.Mamella Raghavendra ...*Defendants*

Notice to Defendant's

D1: Mamella Rangaswamy
D2:Mamella Raghavendra
Both are S/o M.Ramakrishna R/at
D.No:4-480-1,Siva Nagar,
Dharmavaram Town & Mandal.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీరు హాజరు నిమిత్తము 28-01-2026వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

D.L.N. Murthy, Advocate,
Dharmavaram
Cell:9000862009

సీఎంఆర్‌ఎఫ్ కష్టకాలంలో నిజమైన ఆధారం

విశాలాంధ్ర-కదిరి: సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజల కష్టకాలంలో నిజమైన ఆదారమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఆర్ అండ్‌బి కార్యాలయంలో 44మంది లబ్ధిదారులకు రూ.31,05,742 చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మంది కుటుంబాలను ఆదుకుంటున్నామని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

అక్రమ కట్టడాలను వెంటనే తొలగించండి

విశాలాంధ్ర-అమడగూరు: శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయానికి రహదారి అడ్డంగా ఉన్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం కదిరి ఆర్డీఓ వి.వి.ఎస్.శర్మకు వినతిపత్రం అందజేశారు. ఆలయానికి 850 ఏళ్ల చరిత్ర ఉన్నప్పటికీ సర్వే నంబర్ 965లో కొందరు భూస్వాములు దుకాణాలు, షెడ్డులు నిర్మించుకోవడంతో భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. రథోత్సవం సమయంలో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.వెంటనే స్పందించిన ఆర్డీఓ, తహసీల్దార్ రామనాథ్ రెడ్డికి ఫోన్ ద్వారా అక్రమ కట్టడాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జేసీబీలతో కూల్చివేయాలని, అడ్డుపడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఎం.పి.డి.ఓ, తహసీల్దార్ పర్యవేక్షణలో రహదారి సాఫీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అమడగూరు, చీకిరేవులపల్లి, గుండువారిపల్లి ప్రజలు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ ..

విశాలాంధ్ర-హిందూపురం : బేవినహళ్లి పీహెచ్‌సీని డిప్యూటీ డిఎంహెచ్వో మంజువాణి సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పీహెచ్‌సీలో ల్యాబ్ ఫార్మసీ, లేబర్ రూమ్ కలియ తిరిగి, పేషెంట్‌లతో కలిసి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ప్రతి ఒక్క ప్రోగ్రాం నూరు శాతం సేవలు అందించాలని, ఈహెచ్ఆర్ అభా కార్డ్స్ గురించి చర్చించారు. డిసెంబర్ 21న జరుగు పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. పద్మజ, డాక్టర్. మంజునాథ్, ఎంపిహెచ్ ఈఓ. మల్లప్ప, ఎంపిహెచ్ ఎస్.కళావతి, ఫార్మసిస్ట్. విశ్వనాథ్ తోపాటు ల్యాబ్ టెక్నీషియన్ ఆదిల్ సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ పేపర్స్ పుస్తకాల వితరణ

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని చినగానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం రూపకల్పన చేసిన ఎస్ ఎస్ సి మోడల్ టెస్ట్ పేపర్స్ పుస్తకాల సిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ నిసార్ యాసీన్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. పరీక్షల పట్ల అవగాహన పెంపొందించడానికి, మోడల్ పేపర్స్ ఎంతో ఉపయుక్తమవుతాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తు దేశభవితవ్యాన్ని తీర్చిదిద్దేది విద్యార్థులేనని, వారి ఉన్నత విద్యాసాధనకు అన్ని విధాలా తోడ్పడతానని హామీ ఇచ్చారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రవిరాజ్.. విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో ఇలాంటి పుస్తకాలు ఉపయోగపడతాయన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 9, డిసెంబర్ 2025

వార్డెన్ జగన్నాథపై చర్యలు తీసుకోండి..

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండలో ఎస్సీ హాస్టల్ వార్డెన్ గా పనిచేస్తున్న జగన్నాథం విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వార్డెన్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (పిఎస్ఎఫ్ఐ) ఉరవకొండ మండల అధ్యక్షులు గురు ప్రసాద్, అశోక్ ఇమ్రాన్ సోమవారం అనంతపురంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ ఎస్సీ హాస్టల్లో విద్యార్థులు నానా ఇబ్బంది పడుతున్నా కూడా హాస్టల్ వార్డెన్ జగన్నాథం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఉరవకొండ ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించడం లేదన్నారు. అదేవిధంగా విద్యార్థుల గదులలో దోమలు అపరిశుభ్రత నెలకొన్నాయని దీనివల్ల అనేకమంది విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యారని తెలిపారు. సరైన బాత్రూంలు నీటి సౌకర్యం కూడా లేకపోవడం వల్ల విద్యార్థులు ఆరు బయటకు బయటికి వెళుతున్నారని దీనివల్ల పాముల బెడద వల్ల విద్యార్థులు భయపడుతున్నారని ఆరోపించారు. కొంతమంది పిల్లలకు విషపురుగులు కరిచాయన్నారు. పేద విద్యార్థుల పట్ల వార్డెన్ అన్యాయంగా వ్యవహరిస్తున్నారని. ఇతనిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లాను బాల్య వివాహ రహితంగా తీర్చిదిద్దుదాం

- సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్
- బాల్యవివాహాలపై 1098కు ఫిర్యాదు చేయవచ్చు

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లాను బాల్య వివాహ రహితంగా తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో బాల్య వివాహ ముక్త భారత్ - 100 రోజుల కార్యక్రమం లో భాగంగా మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ రూపొందించిన "బాల్య వివాహం ఆపుదాం - దేవుని కృపను పొందుదాం"అనే నినాదంతో తయారుచేసిన బాల్య వివాహాల వ్యతిరేక గోడపత్రికను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను పూర్తిగా బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి అధికారి, స్వచ్ఛంద సంస్థ, గ్రామస్థాయి సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలి. బాల్య వివాహం ఒక తీవ్ర సామాజిక సమస్య ,ఇది బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు .అందుకే ఎక్కడైనా బాల్యవివాహం జరిగే ప్రయత్నాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు .ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని సమాచారం అందినా, తెలిసినా 1098కు ఫిర్యాదు చేయవచ్చన్నారు . మండల స్థాయి స్పెషల్ ఆఫీసర్లు తమ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలన్నారు.పాఠశాలలు, కళాశాలల్లో బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో విస్తృతమైన అవగాహన తీసుకురావాలని, ఆర్టీసీ బస్సులపై కూడా బాల్య వివాహాల వ్యతిరేక పోస్టర్లు అతికించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం జిల్లా అధికారులు అందరూ కలిసి బాల్య వివాహాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీఓ సువర?, ఐసిడిఎస్ పీడీ ప్రమీల, డీఆర్డీఏ పీడీ నరసయ్య, డీఈవో క్రిష్టప్ప, డీసీపీవో మహేష్, ప్రొటెక్షన్ ఆఫీసర్ మురళీధర్, సోషల్ వర్కర్ ఆనంద్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హే భారత్‌ను మరిచిపోయిన ఆర్టీసీ అధికారులు

విశాలాంధ్ర-గుత్తి: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో నిత్యం వేలమందిప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. ఇది అదునుగా చూసుకుని మూత్ర విసర్జనకు ఒక రేటు, మల విసర్జనకు ఒక రేటు వసూలు చేసుకుంటున్నారు. అయితే అక్కడ వారు వసూలు చేస్తున్న ధరకు వారు కల్పిస్తున్నటువంటి సౌకర్యాలకు ఎటువంటి సామ్యం లేకపోయింది. ఆర్టీసీ పి అండ్ యూజ్ రూములలో కనీస అవసరాలు కల్పించడం లేదు. పైగా సాధారణ ప్రయాణికులకు కల్పించే చిన్నపాటి యూనియన్ కేంద్రం ఒకటి మూసివేశారు. పే అండ్ యూస్ లెట్రిన్ లోపలి వెళ్ళగానే దుర్వాసన వెదజల్లుతోంది. అక్కడ విసర్జన చేసే ప్రయాణికులకు తప్పనిసరి అయిన ముక్కు మూసుకొని పోతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో విసర్జన చేయడం వల్ల అనేక రోగాలను ఎదుర్కోవాల్సిన దారుణమైన పరిస్థితి ప్రయాణికులకు దాపరించింది. అలాగే లెట్రిన్ గుంత, మూత్రం పోయే గుంత నిండి బస్టాండ్ ఆవరణంలోకి పారుతున్నాయి.అధికారులు నిద్రమత్తు వదిలి పర్యవేక్షణ చేస్తే ఇటువంటి పరిస్థితి దాపురించేది కాదు.కొందరు ప్రశ్నించిన ప్రయాణికుల మనోభావాలను పరిశీలిస్తే ఆర్టీసీ బస్టాండ్ పరిధిలో మూడు చోట్ల కేవలం మూత్ర విసర్జన కోసమే ఏర్పాటు చేశారు.అక్కడ ఎటువంటి శుభ్రం చేయకపోవడం తో గత్యంతరం లేక కాంట్రాక్ట్ దక్కించుకున్న చోట ఐదు రూపాయలు చెల్లించి మూత్ర విసర్జన చేస్తున్నారు. అక్కడ శుభ్రం చేయక పోవడానికి కారణం ఏమిటి అని అడిగితే అక్కడ శుభ్రం చేస్తే కాంట్రాక్టర్‌కి డబ్బులు రావు కాబట్టి!!? అధికారులకు అతను అధికంగా ఇచ్చుకోలేదు కాబట్టి!? ఇటువంటి కాంట్రాక్టర్లపై అధికారుల నిద్ర వీడి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రహదారికి మరమ్మతులు చేపట్టండి

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: మండల కేంద్రంలో అధ్వానంగా తయారైన కదిరి- హిందూపురం ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టాలని సిపిఐ మండల కార్యదర్శి చలపతి నాయుడు డిమాండ్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి సుందరయ్య కాలనీ సర్కిల్ వరకు ప్రధాన రహదారి గోతులతో నిండిపోయిందని, ఈ రహదారి గుండా నరకయాతనంగా తయారైందన్నారు. కంకర తేలిన రోడ్డు, కొట్టుకొచ్చిన మట్టిదిబ్బలతో రోడ్డుపై ప్రయాణం పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చినుకు పడితే చాలు రోడ్డంతా చిత్తడి చిత్తడిగా తయారై, ఎటు వెళ్లాలో తెలియక వాహనదారులు తికమక పడుతున్నారని సిపిఐ నాయకులు తెలిపారు.

పొగాకుపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల నందు సోమవారం నేషనల్ టొబాకో కంట్రోల్ ఎన్ సి డి డిస్టిక్ నోడల్ ఆఫీసర్ డాక్టర్. సునీల్ అవగాహన సదస్సు నిర్వహించారు. పొగాకు తీసుకోవడం వల్ల జరిగే నష్టాల గురించి అక్కడున్న విద్యార్థులకు ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైక్రటిస్ట్. రాణమ్మ, సోషల్ వర్కర్. శమంతకమ్మ, దేవునిహళ్లి డాక్టర్ మంజునాథ్, సూపర్వైజర్ కళావతి. కళావతి, ఏఎన్ఎంలు. అన్నపూర?, నారాయణమ్మ తోపాటు ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ వర్కర్, ఆశ వర్కర్ పాల్గొన్నారు.

ఘనంగా ఘంటసాల జయంతి

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కళాకారుల ఐక్యవేదికభవనంలో సోమవారం గాన గంధర్వ ఘంటసాల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హిందూపురం కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు పూల తోట శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఘంటసాల అభిమానులు, స్వర్గీయ సూపర్ స్టార్ కృష? అభిమానులు, తెలుగురాష్ట్రాల కళాకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు నరేష్ అభిమానులు తదితరులు పాల్గొని ఘంటసాల పాటలను పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో కళకళాకారులు ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ పూల తోట శివకుమార్, బీజేపీ నాయకులు చలపతి, గాయకులు మల్లేష్ , నారాయణ, రామలక్ష్మి, ఎస్సార్ విజయలక్ష్మి, సంపూర్ణ శోభ, మిమిక్రీ కళాకారులు నారాయణస్వామి, ఉదయ్ కుమార్, రామమూర్తి, నాగభూషణ, మిలిటరీ చలపతి, ఆర్‌వి 58 మెలోడీస్ రాజు, మండల విద్యాధికారి గంగప్ప, లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ రామ్మూర్తి, ఆర్ఐ. శివన్న, ప్రదీప్, చరణ్, నందకుకుమార్, దేవాంగంశంకరప్ప పాల్గొన్నారు. అనంతరం కళాకారుల ఐక్యవాదిక అధ్యక్షులు పూలతోట శివకుమార్, ముఖ్య అతిథులు, గాయకులు, మిమిక్రీ ఆర్టిస్టులను సన్మానించారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించండి..

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి హ్యాండ్లూమ్ కో ఆపరేషన్ సేల్ సోషల్ సిటీ లిమిటెడ్ ద్వారా అసంఘటిత చేనేత వృత్తి కార్మికులకు ఉత్పత్తి చేసిన నేతన్నల ఉత్పత్తులను విక్రయించుటకు చేనేతల సమస్యలను పరిష్కరించుకుంటూ చేనేత కార్మిక సంఘం నాయకులు పొట్టి గంగాధర్ చేనేతలతో కలిసి సోమవారం తహసిల్దార్ ప్రతాపరెడ్డి కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా పొట్టి గంగాధర్ మాట్లాడుతూ నేతన్నల శ్రమ తగ్గట్లుగా ప్రభుత్వం నుంచి పథకాలను సామాజికంగా ఆర్థికంగా లబ్ధి పొందడానికి సంఘాన్ని , సంస్థలు ఏర్పాటు చేసుకున్నారు కావున మా సొసైటీ సంఘాన్ని ప్రభుత్వం గుర్తించేలా మీ ద్వారా పై అధికారులకు మాపై దయ ఉంచి న్యాయం చేయాలని చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు పొట్టి గంగాధర్ గన్నె విశ్వనాథ్, రామాంజనేయులు చౌడప్ప రామాంజనేయులు గణేష్ పాల్గొన్నారు.

ఆర్ఎంపీలకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-పామిడి: మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద జైభీమ్ రావ్ భారత్ పార్టీ నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు సోమవారం ఆర్ఎంపీ డాక్టర్ల అసోసియేషన్ సంఘీభావం తెలిపారు. ఆర్ఎంపీ డాక్టర్ల సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రత్యేక జీవో విడుదల చేయాలని జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ డిమాండ్ చేశారు.మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు అత్యవసర సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ డాక్టర్లకు వృత్తి భద్రత అవసరమని చెప్పారు. ప్రభుత్వం స్పందించే వరకు మండలాల వారీగా దీక్షలను కొనసాగిస్తామని హెచ్చరించారు. జిల్లా ఆర్ఎంపీ అసోసియేషన్ అధ్యక్షులు మస్తానయ్య, పలువురు వైద్యులు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంట సరస్వతి, పామిడి లక్ష్మి, నారాయణ, వన్నూరు స్వామి, చుట్టా ప్రసాద్, జైభీమ్ రామంజినేయులు, మహేష్ వెంకటేష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన ఉద్యోగికి చేయూత

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న ఉద్యోగి కంప్యూటర్ ఆపరేటర్ కేశవరెడ్డి సొంత ఊరుకు వెళ్తున్న తరుణంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి సన్రైజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉద్యోగికి అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ఎం.అనంతరాముడు, డైరెక్టర్ ఎం.రమేష్ నాయుడు లక్ష రూపాయలు, ఉద్యోగులు లక్ష రూపాయలు మొత్తం 2 లక్షలు అందజేసి చేయూతను అందించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. కళాశాలలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ తమ కుటుంబ సభ్యులుగా భావిస్తామని.. కష్టనష్టాలలో తోడుగా నిలిచి. ఉద్యోగుల అభ్యున్నతకు తోడ్పాటును అందిస్తామన్నారు.

విరాళం అందజేసిన దాసరి హరికృష్ణ

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం శాంతి సిల్క్స్ యాజమని దాసరి హరికృష్ణ ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎమ్. ఎల్. టి. విభాగం కోసం తన వంతు సాయం గా రూ 15 వేలు ప్రిన్సిపాల్ ఎమ్. వనిత వాణికి అందజేశారు. దాత మాట్లాడుతూ ల్యాబ్ పరికరాలు కోసం ఈ విరాళం అందజేశామన్నారు. తదుపరి ప్రిన్సిపాల్, అధ్యాపకులు దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ప్రభాకర్, మల్లికార్జున, సునీత, కళాశాల కమిటీ బండి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాలకు కళవలి తిప్ప పరీవాహక ప్రాంతం నుండి నిత్యం పదుల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లు అక్రమంగా తరలిపోతున్నా, సంబంధిత అధికారులు మాత్రం కళ్ళు మూసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విలువైన సహజ వనరులు దోపిడీకి గురవుతున్నాయని, దీనివల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటున్నదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇసుక పాలసీని పారదర్శకంగా అమలు చేస్తున్నామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. స్థానిక విడపనకల్లు మండల పరిధిలోని పలు గ్రామాలకు కళవలి తిప్ప నుంచి ఎటువంటి అనుమతులు లేకుండానే రాత్రింబవళ్ళు ఇసుక తవ్వకాలు, రవాణా జరుగుతున్నాయి. ఇసుక మాఫియా కార్యకలాపాలు బహిరంగంగా జరుగుతున్నప్పటికీ, మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు తనిఖీలు చేపట్టడం లేదని, వారికి ఫిర్యాదు చేసినా ఫలితం ఉండటం లేదని స్థానికులు వాపోతున్నారు. పరిమితికి మించి ఇసుకను తరలిస్తున్న వాహనాలు వేగంగా ప్రయాణిస్తూ తరచూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. అక్రమ రవాణా కారణంగా ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన కోట్ల రూపాయల ఆదాయానికి గండి పడుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాపై ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సహజ వనరులను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలోని గిరిజన బాలికల హాస్టల్‌ను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ మంగళవారం చేశారు. విద్యార్థులు వసతి సౌకర్యాలు, భోజన నాణ్యత, నీటి సరఫరా, పరిశుభ్రత వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు.హాస్టల్‌లో నివసిస్తున్న విద్యార్థులతో మంత్రి సవితమ్మ నేరుగా ముచ్చటిస్తూ వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. భోజనంలో ఏవైనా లోపాలు ఉన్నాయా, నెలకు అందే వస్తువులు సమయానికి అందుతున్నాయా, చదువుకు కావాల్సిన వాతావరణం సరిగా ఉన్నదా అంటూ ప్రతి అంశాన్ని వివరంగా అడిగి తెలుసు కున్నారు.విద్యార్థులు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హాస్టల్‌లో భద్రతా ఏర్పాట్లు,వంట గది పరిశుభ్రత, గదుల శుభ్రత, వైద్య పరీక్షల రెగ్యులర్ ఫాలోఅప్‌పై కూడా మంత్రి ప్రత్యేకంగా పరిశీలించారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలి, ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామంతో పాటు యోగా వంటివి చేయాలని మంత్రి సవితమ్మ విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మైదానంలో వాకింగ్ చేశారు.హాస్టల్ అభివృద్ధి కోసం ఇంకా అవసరమైన సదుపాయాల కోసం , త్వరలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా న్యాయవాదులు కోటి సంతకాలు సేకరణ

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ పట్టణంలో సోమవారం వైసీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ పార్టీ అధ్యక్షులు వైస్ జగన్ మోహన్‌రెడ్డి పిలుపుమేరకు కోటి సంతకాల కార్యక్రమాన్ని న్యాయవాదులు నిర్వహించారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడుఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలను శంకుస్థాపన చేశారని, ఇప్పుడు 7 మెడికల్ కళాశాలలు పూర్తిస్థా యిలో నిర్మాణం పూర్తి అయినాయి, మిగతా 10 కళాశాలలు,వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ప్రైవేటీకరణ చేస్త ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వైద్య విద్య మాత్రమే కాకుండా పేద ప్రజలకు ఉచిత వైద్యం దూరం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, పెనుకొండ నియోజగవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు విశ్వనాథ్ నాయక్, జావిద్, మాజీ అధ్యక్షులు అశ్వత్ నారాయణ, బాలాజీ, నాగిరెడ్డి,గంగే నాయక్, హరీష్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-గాండ్లపెంట : డిసెంబర్ 21 నుంచి 23 వరకు మండలమంతటా జరుగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి రామకృష? మరియు వైద్యాధికారి డాక్టర్ మహేశ్వర మారుతి అధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో చేయవలసిన ముఖ్య బాధ్యతలు, అనుసరించాల్సిన జాగ్రత్తలు, పిల్లలకు వ్యాక్సిన్ వేయించే విధానం వంటి అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు శిక్షణలో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, డిప్యూటీ హెచ్.ఇ.ఓ విజయ్ కుమార్, సూపర్‌వైజర్లు ఉపేంద్ర రెడ్డి, విజయ కుమారి, అలాగే ఎం ఎల్లు హెచ్ పిలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే అయ్యప్ప స్వామి ఆలయంలో స్వాములకు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి గ్రామానికి చెందిన పీవీ జయప్రకాష్, లీలావతి, కుమారులు నరేంద్రబాబు, సురేంద్రబాబు, చేతులమీదుగా 25 వేల రూపాయలను ఆలయంలోని గురుస్వాములకు అందజేశారు. ఆలయంలో ప్రతి సంవత్సరం స్వామి మాల ధరించిన ప్రతి ఒక్కరికి నెల రోజులు పాటు అన్నదాన కార్యక్రమాన్ని దాతల సహకారంతో ప్రతిరోజు నిర్వహిస్తున్నారు. ఇందుకు దాతలకు వారు అభినందనలు తెలిపారు.

పాఠశాల పరిస్థితిపై ప్రజల ఆవేదన

విశాలాంధ్ర-గుడిబండ: జమ్మలబండ గ్రామపంచాయతీ పరిధిలోని కదుపులయ్య పాళ్యం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామంలోని పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు 25 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. విద్యార్థులు ఉపయోగించే బాత్రూంలు పూర్తిగా అపరిశుభ్రంగా ఉండటంతో పాటు పాఠశాల ప్రాంగణంలో పెద్దపెద్ద చెట్లు పెరిగిపోవడంతో విషపూరిత పాములు తేళ్లకు నిలయంగా మారిందని అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన స్పందించడం లేదని త్వరలోనే ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దృష్టికి తీసుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులను వివరణ కోరగా పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకొని కమిటీ సభ్యులతో చర్చించి సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.

విజ్ఞాన యాత్రకు వెళ్లిన విద్యార్థులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు చదువుతున్న విద్యార్థులు సోమవారం ప్రధానోపాధ్యాయులు రాఘవయ్య ఆధ్వర్యంలో విజ్ఞాన యాత్రకు 110 మంది విద్యార్థులు లేపాక్షి, మరియు చిలమత్తూరు మండలంలోని వీరాపురం సైబీరియన్ పక్షుల తిలకించటానికి విజ్ఞాన యాత్ర వెళ్లి పిల్లలు లేపాక్షి నందు శిల్పకళా వైభవము రాజుల కాలంలో వారు వాడినటువంటి సాంకేతిక నైపుణ్యం గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారని రాఘవయ్య తెలిపారు.

10 నుండి ఉపాధ్యాయులకు టెట్

డీఈఓ కృష్ణప్ప

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఈనెల 10వ తేదీ నుండి 21వ తేదీ వరకు జిల్లాలోనే ఉపాధ్యాయులకు ట్రెట్టు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని. డీఈఓ కృష్ణప్ప తెలిపారు. ఈ పరీక్షలను పుట్టపర్తిలో ఒక కేంద్రాన్ని బెంగళూరులో మరొక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్ష ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు. మధ్యాహ్నం 2.30 నుండి సాయంకాలం 5 గంటల వరకు ప్రతిరోజు రెండు విడదల్లో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. ఉపాధ్యాయులు 4520 మంది హాజరవుతారన్నారు. హాల్ టికెట్టు గుర్తింపు కార్డుతో పాటు ఒక గంట ముందుగానే హాజరు కావాలన్నారు.

బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా వైస్ ప్రెసిడెంట్‌గా ఆదినారాయణ యాదవ్

విశాలాంధ్ర-ముదిగుబ్బ: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబీసీ మోర్చా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా గొ ద్దు మరి ఆదినారాయణ యాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వైద్య, విద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ మంత్రి బీజేపీ జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పీవీన్ మాధవ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్, సత్యసాయి జిల్లా బీజేపీ అధ్యక్షులు శేఖర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

శిక్షణా తరగతుల్లో కన్వీనర్, ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర-చిలమత్తూర్: చిలమత్తూరు మండలం టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కోడూరు మీసేవ సూర్యనారాయణ, సోమవారం టిడిపి కేంద్ర కార్యాలయం మంగళగిరి లో జరిగిన మండల కన్వీనర్లు ప్రధాన కార్యదర్శుల శిక్షణా తరగతులకు హాజరైనారు ఈ సందర్భంగా మొదటి రోజు శిక్షణ తరగతుల అనంతరం కొల్లు రవీంద్ర ను మంగళగిరిలో కలిసి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మిద్దాం..

విశాలాంధ్ర-పెనుకొండ: ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జిల్లా బాలల సంరక్షణ విభాగం నుండి కౌన్సిలర్ శివలత, సచివాలయం మహిళా పోలీస్ ఉష, బాల్య వివాహాల గురించి వాటి అనర్థాల గురించి బాల్య వివాహ చట్టం 2006 పిల్లలను లైంగిక వేధింపుల నుండి కాపాడే చట్టాల గురించి వివరించడం జరిగింది. బాల్య వివాహ రహిత సాయి జిల్లాగా సాధ్యమైనంత కృషి చేస్తామని కళాశాల యాజమాన్యం మరియు పిల్లలు బాల్య వివాహ ముక్త భారత్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కళాశాల అధ్యాపకులు మూర్తి, బషీర్ అహ్మద్, ఉమా శంకర్,

గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని రాయల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రధానమంత్రి సురక్షిత మాతృత అభియాన్ ప్రోగ్రామ్ భాగంగా హై రిస్క్ గర్భిణీతులందరికీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవరాజన్ డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో సోమవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సరైన పోషక ఆహారం తీసుకోవాలని పేర్కొన్నారు. హైరిస్క్ గర్భవతులు ఈడిడికి వారం ముందు ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు కోసం అడ్మిట్ కావాలని తెలిపారు 108 వాహనం ద్వారానే కాన్పుల వెళ్లడం సురక్షితమని మలేరియా సబ్ యూనిట్ అధికారి చిగురుపాటి శ్రీనివాసులు తెలిపారు. గర్భిణులకు ప్రముఖ పారిశ్రామికవేత్త రంజిత్ కుమార్ ఉచిత భోజన సౌకర్యం కల్పించారు ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ గంగాదేవి మేల్ సూపర్వైజర్ షబ్బీర్ అహ్మద్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-గుత్తి: గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రాం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో గుత్తి ఆర్ యస్ లోని మూడవ వార్డు, గుత్తి ఆర్.ఎస్.రైల్వే పెన్షనర్ల కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు,గుత్తి మున్సిపల్ వైస్ చైర్మన్ బిందె వరలక్ష్మి అధ్యక్షతన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల్లో భాగంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేస్తున్నారని, దాని వలన కలిగే నష్టాలను వివరించారు. వైసీపీ సీనియర్ నాయకులు జి.ఎం.బాషా,గురు ప్రసాద్ యాదవ్, కె.ఎం.రంగనాయకులు, కార్యకర్తలు కార్పెంటర్ కరీం.జబీర్,షబ్బీర్, యాషిన్, షేక్షా వాలి,సాదిక్, నజీర్,కిట్ట,చాకలి శివ పాల్గొన్నారు.

గ్యాస్ ఏజెన్సీలతో సమావేశం

విశాలాంధ్ర-గుంతకల్లు: స్థానిక30వవార్డు లోట్రావెల్స్ బంగ్లా ఆవరణలో ప్రభుత్వం ద్వారా ఇచ్చే ఉచిత గ్యాస్ డబ్బులు పడని వారికోసం ఆర్డిఓ, తాసిల్దార్ ని ప్రజలు అభ్యర్థించినారు. ఈ సందర్భంగా సోమవారం మహమ్మద్ ఇండియన్ గ్యాస్, మణికంఠ భారత్ గ్యాస్, వినాయక భారత్ గ్యాస్, ఏజెన్సీ లవారు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా తాహసిల్దార్ రమాదేవి పాల్గొని గ్యాస్ డబ్బులు పడని వారికందరికీ అనుమానాలు తీర్చడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. గ్యాస్ డబ్బులు పడని వారు 500 మంది పైగానే ఉన్నారునీ మీరందరూ డబ్బులు ఎందుకు పడలేదో అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మెహర్ నిస్సా బేగం,మాజీ కౌన్సిలర్ రామాంజ నేయులు(అంజి) ఓ చంద్రయ్య ఇన్‌చార్జులు పి ఇలియాస్ ఖాన్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి మహోత్సవం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో సోమవారం అయ్యప్ప స్వామి మొదటసారి మాల వేసిన కన్య అయ్యప్ప స్వాములకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు మధ్యాహ్నం 12 గంటల నుండి అయ్యప్ప స్వాములకు యాడికి ప్రజలకు, ఎంపీపీ బొంబాయి ఉమాదేవి వైసిపి ఎస్సిసి సభ్యులు రమేష్ నాయుడు దంపతులు 2000 మందికి అన్నప్రసాద(బిక్ష) కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్ ఎంపీటీసీ సభ్యులు బొంబాయి బ్రదర్ వెంకట్ నాయుడు అవుకు నాగరాజు రామ్మోహన్, నాయకులు బాల రెడ్డి ,కిట్టయ్య నాగప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం నాలుగు గంటలకు అయ్యప్ప స్వామి గ్రామోత్సవం రథం వెంట 108 దీపాలతో చిన్నారుల శోభాయాత్ర పేటతుళ్ళి నాట్య ప్రదర్శనలతో యాడికి పురవీధులంతా అయ్యప్ప స్వాములు ఊరేగింపు చేశారు. అనంతరం కోటా నిర్మలమ్మ షణ్ముఖ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో రాత్రికి అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు

వైసీపీలో కీలక నియామకాలు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: శెట్టూరు మండలానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులకు పార్టీలో ప్రముఖ బాధ్యతలు లభించాయి. పార్టీ అధిష్టానం ఇటీవల ప్రకటించిన కమిటీల్లో శెట్టూరు మండల నేతలకు పలు కీలక పదవులు కేటాయించడంతో స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది. తాజా నియామకాల ప్రకారం వన్నూరుస్వామి వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా, లింగప్ప ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా, శ్రీనివాసులు ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా, నవీన్‌కుమార్ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. కొత్తగా పదవులు పొందిన నేతలు కళ్యాణదుర్గం పార్టీ కార్యాలయాన్ని సందర్శించి, శెట్టూరు మండల కన్వీనర్ ఎంఎస్ హనుమంత రాయుడు, ఎంపీపీ సోమనాథరెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్ దొడ్డ తిప్పేస్వామిలతో కలిసి కళ్యాణదుర్గం సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు కీలక బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కోసం తమ వంతు పాత్రను నిబద్ధతతో నిర్వర్తిస్తామని తలారి రంగయ్యకు హామీ ఇచ్చారు.

మోడల్ క్వశ్చన్ పేపర్ విడుదల

విశాలాంధ్ర-ఉరవకొండ: యుటిఎఫ్ రూపొందించిన మోడల్ క్వశ్చన్ పేపర్స్ ను వజ్రకరూరు మండలం చాబాలా ప్రభుత్వ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎండి ప్రసాద్ అధ్యక్షతన గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ చేతులమీదుగా విడుదల చేసి విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు మోడల్ క్వశ్చన్ పేపర్స్ ఉపయోగించుకొని పదవ తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముల్లాలాల్లు సాహెబ్, గ్రామపెద్దలు లేపాక్షి ,పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఐక్య ఉపాధ్యాయ ప్రతినిధులు శ్రీధర్, గిరిధర్, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వాజ్ పేయ్ విగ్రహ ఆవిష్కరణకు తరలిరండి

విశాలాంధ్ర-కణేకల్లు: ఈ నెల 12వ తేదీన అనంతపురంలో జరుగనున్న మాజీ ప్రధాని, అజాత శత్రువు, భారత రత్న అటల్ బిహారి వాజపేయ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి జన సమీకరణకై కనేకల్‌లో సోమవారం రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్, మాధవ్ ఆధ్వర్యంలో కణేకల్ మండల అధ్యక్షులు తిప్పేస్వామి అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. వాజ్ పేయ్ విగ్రహ ఆవిష్కరణకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఇంచార్జి జీవి నాయుడు అనంతపురం జిల్లా కార్యదర్శి కరణం నరేంద్ర స్వామి, కణేకల్ మండల కార్యదర్శి క్రాంతికుమార్, యాదవ్ మండల ఉపాధ్యక్షులు కే నాగరాజు, మాజీ అధ్యక్షులు మల్లయ్యచౌదరి, మండల మహిళా ఉపాధ్యక్షులు నేత్రవతి, సీనియర్ లీడర్ నాగభూషణం, జక్కుల వాడికి ఎర్రిస్వామి, పాల్గొన్నారు.